# ఆశావహ అంచనాలను మోసుకువచ్చిన 2024

2023 శుభమంటూ వీడ్కోలు పలికింది. 2024 కోటి ఆశలతో ఆహ్వానం పలికింది. 2024లో సకారాత్మక మార్పులు జరగడానికి ప్రతి ఒక్కరు ఆరోగ్యకర తీర్మానాలు తీసుకొని ఆ దిశగా సాధన ప్రారంభించాలి. స్థూలకాయులు బరువు తగ్గడం, అత్యుత్తమ నైపుణ్య విద్యను ఆర్జించడం, జీవనశైలిలో సకారాత్మక మార్పులు చేసుకోవడం, వ్యాపారంలో లాభాలను పెంచుకోవడం, ఉద్యోగంలో ప్రమోషన్లు పొందడం, వివాహిత యువత సకాలంలో పిల్లల్ని కనడం, సరైన వయస్సులో యువత పెళ్లికి సిద్ధపడడం, విద్యార్థులు మార్కులను/ర్యాంకులను పెంచుకోవడం, సృజనకు పట్టం కట్టడం లాంటి ప్రధాన తీర్మానాలు తీసుకొని ఆ దిశగా 365 రోజులు కృషి చేయాలి. 2024 శుభంగా వీడ్కోలు పలకడానికి మనం తీసుకున్న తీర్మానాలను సాకారం చేసుకోవడంలో ఫోకస్ లేదా దృష్టి పెట్టాలి. మన కృషి లేకుండా 2024 ఏడాది ఎలాంటి ప్రయోజనాలను ఇవ్వదని, మనమే విజయ తీరాలకు చేరడానికి శ్రమ చేయాలని తెలుసుకొని, శుభకరమైన 2024 ఏడాది తీర్మానాలను/అంచనాలను నిర్ణయించుకోవాలి.

**ఏఐ ఆధారిత జీవనశైలి అంచనాలు:**

ఛాట్‌జిపిటీ రాక తర్వాత రెట్టించిన ఉత్సాహంతో ఆర్టిఫీసియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కొత్తపొంతలు తొక్కనుంది. 2024 సంవత్సరంలో ఏఐ ఆధారిత అద్భుతాలతో మానవ జీవనశైలి సమూలంగా మారనుంది. 2024ను ఏఐ విప్లవ సంవత్సరంగా పిలవడం జరుగుతుందేమో అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రానున్న రోజుల్లో ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు భారతీయ యువ టెక్నొక్రాట్లకు వరంగా మారనున్నాయి. 2024లో స్మార్ట్‌ఫోన్స్, కంప్యూటర్ హార్డ్‌వేర్ ధరలు తగ్గనున్నాయని అంచనా వేస్తున్నారు. డిజిటల్ యుగంలో లాగిన్స్, పాస్‌వర్డ్స్, బార్‌కోడ్స్, ఫిజికల్ ఐడి చెకిన్స్‌కు బదులుగా ఫేస్ ఐడి భద్రత ఉద్యమ గుర్తింపు రానుంది.

**రాజకీయ ముఖచిత్ర అంచనాలు:**

2024లో ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ దేశాల్లో సాధారణ ఎన్నికలు జరుగనున్నాయి. భారత్‌లో ఏప్రిల్/మే నెలల్లో, అమెరికాలో నవంబర్ మాసంలో కొత్త కేంద్ర ప్రభుత్వాలు కొలువుతీరనున్నాయి. గత మాసంలో నిర్వహించిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ముఖ్యమైన మూడు రాష్ట్రాల్లో భాజపా ప్రభుత్వాలు ఏర్పడడంతో సాధారణ ఎన్నికల్లో కూడా కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరవచ్చనే పలు సర్వే అంచనాలు చక్కర్లు కొడుతున్నాయి.

**ఆర్థిక అంచనాలు:**

2024లో బ్యాంకు లోన్లు, క్రెడిట్ కార్డుల వాడకాలు పెరుగుతూ ఈఎంఐ ఇన్‌సాల్‌మెంట్ చెల్లింపులు పెరగనున్నాయి. సామాన్య ప్రజలు కూడా ఫోన్ పే, గూగుల్ పే లాంటి ఈ-చెల్లింపులకు మొగ్గు చూపడం శుభ పరిణామం. రానున్న రోజుల్లో పౌరసమాజం స్టాక్ మార్కెట్ పెట్టుబడులకు ఇష్టపడడం జరుగవచ్చు. రెండు యుద్ధాలు భీకరంగా జరుగుతున్న వేళ ప్రపంచ దేశాలు ఆర్థికంగా ఆటుపోట్లను, ద్రవ్యోల్బణం కూడా పెరగడం కూడా అనుభవిస్తున్నాయి. విద్య, ప్రజారోగ్య రంగాలు మరింత ఖరీదు కానున్నాయి.

**సామాజిక అంశాల అంచనాలు:**

భారతీయుల సగటు ఆదాయాలు 8 శాతం వరకు పెరగడంతో జీవన ప్రమాణాలు పెరగనున్నాయి. రోడ్లు, ఏయిర్‌పోర్టులు, హైవేస్, రైళ్ల ప్రాజెక్టులు, వేగవంతమైన రైళ్లు రానుండడంతో ప్రజారవాణ సులభం అవుతూ రాజ్యమేలనున్నది. అయోధ్య రామ మందిర నిర్మాణం పూర్తి కావడంతో 22 జనవరిని హిందూ బంధువులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రతిష్ట కార్యక్రమాలు జరగనున్నాయి. కరోనాతో కుదేలైన విమానయాన పరిశ్రమ కుదుటపడి విమాన ప్రయాణాలు చవక కావచ్చుని, సామాన్యులు సహితం ఆకాశ మార్గాలను రుచు చూడనున్నారు. ప్రపంచ మానవాళి తమ గోతిని తామే తవ్వుకున్నట్లు కాలుష్య భూతాలను పెంచి పోషిస్తున్నారు. ప్లాస్టిక్ గరళ కాలుష్యంతో పాటు గాలి, నేల, నీరు కలుషితం కావడంతో మనిషి ఆరోగ్యం గాల్లో దీపం కానుంది.

**మానవ సంబంధాల అంచనాలు:**

యువకులు యుక్తవయస్సులో వివాహాలకు ఉత్సాహం చూపడం లేదు. నేటి యువత 30 ఏళ్లు దాటితేనే అక్షింతలకు సిద్ధం అవుతున్నారు. వివాహం తరువాత పిల్లల్ని కనడానికి సుదీర్ఘకాలం పాటు ఆలోచిస్తున్నారు. వివాహం కన్న ఉద్యోగాల్లో స్థిరపడడమే ప్రధాన మంత్రం అవుతున్నది. సహజీవన చిత్రవిచిత్రాలు, సింగిల్ పేరెంట్ కుటుంబాలు మరింత వేగంగా విస్తరించనున్నాయి. మానవ ఏకాగ్రతను స్మార్ట్‌ఫోన్ ఆకర్షిస్తూ విలువైన కాలాన్ని హరిస్తున్నది. మానవ సంబంధాలను వదిలి డిజిటల్ ప్రపంచంతో సంసారాలు చేయనున్నారు. మాటలు, బంధువులు, మిత్రులు పలుచబడనున్నారు. నేటి డిజిటల్ యువత ప్రేమ వివాహాలు, కులమతాంతర వివాహాలకు ఓట్లు వేయనున్నారు. పెద్దలు కుదిర్చిన పెళ్లిళ్లకు బదులు తామే కుదుర్చుకున్న వివాహాలకు పెద్దలను ఒప్పిస్తున్నారు. నేటి యువత తమ నిర్ణయాలను తామే తీసుకుంటూ అమ్మనాన్నల సలహాలకు ఆస్కారం ఇవ్వడం లేదు. స్వలింగ వివాహాలతో పాటు ఎల్‌జిబిటిక్యూ వర్గాలకు సమాజ గుర్తింపు పెరగనుంది.

## ప్రజారోగ్య అంచనాలు:

ఆరోగ్య పరిరక్షణ విజ్ఞానం పెరగడంతో తీపి పదార్థాలను దూరం పెట్టనున్నారు. బీపీ, షుగర్ సమస్యలు అధికం కావడంతో జీవనశైలిలో మార్పులకు ప్రజలు శ్రీకారం చుట్టనున్నారు. ఆరోగ్యాలను హరించే క్రేజీ ఫుడ్స్, సూపర్ ఫుడ్స్, అశాస్త్రీయ ఆహారపు అలవాట్లు పెరగనున్నాయి. జిమ్ కల్చర్ ఫాషన్‌గా మారుతోంది. ఫిట్‌నెస్ వాచ్‌లు, స్లీప్ ట్రాక్స్, ఫుడ్ డెయిరీ యాప్‌ల వాడకం ఊపందుకోనున్నది. స్థూలకాయ సమస్యలకు శారీరక శ్రమకు బదులుగా అనారోగ్యకర ఔషధాలు/డ్రగ్స్ వాడడానికి స్థూలకాయులు మొగ్గుచూపనున్నారు.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# ప్రజాపాలనపై బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అపోహలు సృష్టిస్తే ఊరుకోం...సుంచు సంతోష్




మహబూబాబాద్, జనవరి 5: (నేటినిజం ప్రతినిధి): ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేసేందుకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామాలలో దరఖాస్తులు తీసుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలనపై బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అపోహలు సృష్టిస్తే ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ హెచ్చరించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్ లతో కలిసి మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీ లపై అవగాహన లేని మండల ప్రజా ప్రతినిధులు మాట్లాడుతున్న తీరుపై స్వంత బిఆర్ఎస్ పార్టీ వారే బహాటంగా విమర్శిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు పరస్తామని ఇచ్చిన హామీలలో ఇప్పటికే రెండు నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదేనని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. మంత్రి హోదాలో ఉన్న మీ నాయకుని పాలకుర్తి ప్రజలు మట్టి కరిపించి, తిరస్కరించి ఇంటికి పంపిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల్లో మార్పు రావటం లేదని విమర్శించారు. అహంకారంతో ప్రభుత్వంపై బురద చల్లడం సరైంది కాదన్నారు. గత 10 ఏళ్లలో ఇచ్చిన ఒక్క హామీ నేరవేర్చని మీరు దయ్యాలు వేదాలు వల్లించినట్టు ప్రజా ప్రభుత్వం పై అనుమానాలు ఉన్నాయనిడం సిగ్గుచేటు అన్నారు. స్థానిక జెడ్పిటిసి, ఎంపీపీలు తాకతకు మించి మాట్లాడడం మంచిది కాదని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మీ నాయకున్ని చిత్తుచిత్తుగా ఓడించిన ఇంకా అవాకులు చెవాకులు పలుకుతున్న మీకు రాబోయే ఎన్నికల్లో మీ పరిస్థితి ఏంటో ఆలోచించాలన్నారు. ఒకటి నుండి రెండు ఎకరాలకు రైతుబంధు ఈరోజు నుండి పడుతున్నాయని, రెండు,మూడు రోజుల్లో అందరికి పడతాయని కళ్ళు తెరిచి చూసి మీ పద్ధతిని పద్ధతులను మార్చుకోవాలని ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, నకరికంటి కొమరయ్య, అలువాల సోమయ్య, ధర్మారపు మహేందర్, వేల్పుల రామచందర్, ధర్మారపు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య విమానాశ్రయాన్ని ఒక అంతర్జాతీయ విమానాశ్రయంగా చేసేందుకు ఆమోదం తెలిపిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, జనవరి 5: అయోధ్య విమానాశ్రయాన్ని ఒక అంతర్జాతీయ విమానాశ్రయం గా ప్రకటించే మరియు దానికి "మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం, అయోధ్యధామ్" అనే పేరు ను పెట్టే ప్రతిపాదన కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదాన్ని తెలిపింది.

అయోధ్య యొక్క ఆర్థికపరమైన సామర్థ్యాన్ని మరియు ప్రపంచ స్థాయి తీర్థ స్థలం గా దాని ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకోవడం తో పాటు గా, విదేశీ తీర్థయాత్రికుల ను, పర్యటకుల ను దృష్టి లో పెట్టుకొని ఈ నగరం యొక్క తలుపులను తెరవడం కోసం అయోధ్య విమానాశ్రయాని కి అంతర్జాతీయ హోదా ను ఇవ్వడం చాలా మహత్వపూర్ణమైనటువంటిది అని చెప్పాలి.

విమానాశ్రయాని కి "మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం, అయోధ్యధామ్" అనే పేరు ను పెట్టడం అంటే అది రామాయణ మహా కావ్యాన్ని రచించినటువంటి మహర్షి శ్రీ వాల్మీకి కి శ్రద్ధాంజలి ని ఘటించడం తో సమమైంది అని చెప్పాలి. ఈ పేరు తో విమానాశ్రయం యొక్క అస్తిత్వానికి ఒక సాంస్కృతిక వన్నె ను సంతరించినట్లు అవుతున్నది.

అయోధ్య తనకు ఉన్నటువంటి సాంస్కృతికం గా ఉన్నటువంటి పునాదుల తో పాటు వ్యూహాత్మకంగా కూడాను ఒక ప్రముఖమైనటువంటి ఆర్థిక కేంద్రం గా మరియు తీర్థయాత్రా స్థలం గా మారే స్థితి లోగి ఉంది.

అంతర్జాతీయ తీర్థయాత్రికుల దృష్టి ని మరియు వ్యాపారాల ను ఆకట్టుకొనేందుకు ఈ విమానాశ్రయాని కి ఉన్నటువంటి సత్తా ఈ నగరానికి గల చారిత్రిక ఖ్యాతి తో తులతూగనుంది.

# హైడ్రోకార్బన్ రంగంలో సహకారంపై భారత్, గయానా మధ్య అవగాహన ఒప్పందంపై సంతకాలు చేయడానికి ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రివర్గం

న్యూఢిల్లీ, జనవరి 5: హైడ్రోకార్బన్ రంగంలో సహకారంపై భారత్, గయానా మధ్య అవగాహన ఒప్పందంపై సంతకాలు చేయడానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. హైడ్రోకార్బన్ రంగంలో సహకారానికి సంబంధించి కుదిరిన అవగాహన ఒప్పందం (ఎంఒయు) పై కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ, గయానా సహజ వనరుల మంత్రిత్వ శాఖ సంతకాలు చేయడానికి ఆమోదం తెలిపింది.

అవగాహన ఒప్పందం వివరాలు:

అవగాహన ఒప్పందం ప్రకారం హైడ్రోకార్బన్ రంగం విలువ ఆధారిత కార్యక్రమాల్లో భాగంగా గయానా నుంచి భారతదేశం ముడి చమురు తీసుకుంటుంది. గయానాలో చమురు అన్వేషణ, ఉత్పత్తి విభాగంలో భారత దేశానికి చెందిన సంస్తలు పాల్గొంటాయి. హైడ్రోకార్బన్ రంగం సహా ముడి చమురు శుద్ధి, సామర్థ్య పెంపుదల, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని బలోపేతం చేయడం వంటి రంగాల్లో రెండు దేశాలు కలిసి కార్యక్రమాలు అమలు చేస్తాయి. సహజ వాయువు రంగంలో సహకారం, గయానాలో చమురు, గ్యాస్ రంగంలో నియంత్రణ విధాన వ్యవస్థ అభివృద్ధి చేయడానికి భారతదేశం సహకారం అందిస్తుంది. జీవ ఇంధనంతో సహా క్లీన్ ఎనర్జీ రంగం, పునరుత్పాదక రంగం., సౌరశక్తి మొదలైన రంగాల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తాయి.

గయానా తో హైడ్రోకార్బన్ రంగంలో కుదిరిన అవగాహన ఒప్పందం ద్వైపాక్షిక వాణిజ్యాన్ని బలోపేతం చేస్తుంది, ఒకదానికొకటి దేశాల్లో పెట్టుబడులను పెంపొందిస్తుంది. ముడి చమురు వనరులను వైవిధ్య పరచడానికి సహాయపడుతుంది. దీనివల్ల దేశం ఇంధన సరఫరా భద్రత మరింత మెరుగు పడుతుంది. గయానాలో చమురు అన్వేషణ, ఉత్పత్తి రంగంలో ప్రవేశించడానికి భారతదేశానికి చెందిన సంస్థలకు అవకాశం కలుగుతుంది. అంతర్జాతీయ చమురు, గ్యాస్ కంపెనీలతో కలిసి పని చేయడం భారతదేశానికి చెందిన సంస్థలు అనుభవం పొంది ఆత్మ నిర్భర్ భారత్ నిర్మాణం కోసం జరుగుతున్న ప్రయత్నాలకు తమ వంతు సహకారం అందించ గలుగుతాయి.

సంతకం చేసిన తేదీ నుంచి ఈ అవగాహన ఒప్పందం అమల్లోకి వస్తుంది మరియు ఐదు సంవత్సరాల పాటు అమలులో ఉంటుంది . ఒప్పందం రద్దు చేయడానికి మూడు నెలల ముందు ఏదైనా పక్షం మరొక పక్షానికి లిఖితపూర్వక నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది..కాని పక్షంలో క్విన్క్వేనియం ప్రాతిపదికన ఒప్పందం పునరుద్ధరణ జరుగుతుంది.

ఇటీవలి కాలంలో గయానా చమురు, గ్యాస్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధించింది. ప్రపంచంలో సరికొత్త చమురు ఉత్పత్తిదారుగా గయానా అవతరించింది. 11.2 బిలియన్ బ్యారెళ్ల చమురుకు సమానమైన నిక్షేపాలను గయానా గుర్తించింది. ఇవి మొత్తం ప్రపంచ చమురు గ్యాస్ ఆవిష్కరణలలో 18% కనుగొన్న చమురులో 32% వరకు ఉంటాయని అంచనా. , గయానా ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదల సాదిస్తుందని ఒపెక్ వరల్డ్ ఆయిల్ అవుట్ లుక్ 2022 పేర్కొంది. ద్రవాల సరఫరా 2021 లో 0.1 ఎంబి / డి నుంచి 2027 నాటికి 0.9 ఎంబి / డి కి పెరుగుతుందని ఒపెక్ అంచనా వేసింది.

బిపి స్టాటిస్టికల్ రివ్యూ ఆఫ్ వరల్డ్ ఎనర్జీ 2022 ప్రకారం భారతదేశం ప్రపంచంలో 3 వ అతిపెద్ద ఇంధన వినియోగదారుగా , 3 వ అతిపెద్ద చమురు వినియోగదారుగా, 4 వ అతిపెద్ద రిఫైనరీ సామర్థ్యం గల దేశంగా గుర్తింపు పొందింది. పెరుగుతున్న ఇంధన అవసరాలతో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఉందని బిపి స్టాటిస్టికల్ రివ్యూ ఆఫ్ వరల్డ్ ఎనర్జీ 2022 పేర్కొంది. . బిపి ఎనర్జీ అవుట్ లుక్ మరియు ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ అంచనా ప్రకారం 2040 వరకు భారతదేశ ఇంధన డిమాండ్ సంవత్సరానికి 3% పెరుగుతుంది. 2020-2040 మధ్య ప్రపంచ ఇంధన డిమాండ్ వృద్ధిలో భారత్ వాటా 25-28 శాతం గా ఉంటుందని అంచనా. ఇంధన భద్రత ద్వారా ప్రజలకు అందుబాటు ధరలో ఇంధన సరఫరా చేయడానికి భారతదేశం హైడ్రోకార్బన్ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ముడి చమురు వనరుల వైవిధ్య వినియోగం కోసం చర్యలు అమలు చేస్తోంది. విదేశాల్లో లభిస్తున్న ఇంధన వనరులను సాధించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. దీనివల్ల ఇంధనం కోసం ఒకే భౌగోళిక/ఆర్థిక యూనిట్‌పై ఆధారపడటాన్ని తగ్గించి, భారతదేశం వ్యూహాత్మక యుక్తిని బలపరుస్తుంది.

గయానా ప్రాముఖ్యతను గుర్తించిన భారతదేశం హైడ్రోకార్బన్ రంగంలో గయానా తో సహకారం కుదుర్చుకోవాలని నిర్ణయించింది.

# వాణిజ్య వేలం కింద ఉత్పత్తిని ప్రారంభించిన ఆరు బొగ్గు గనులు & త్వరలో కార్యకలాపాలు ప్రారంభించనున్న మరో మూడు

న్యూఢిల్లీ, జనవరి 5: బొగ్గు మంత్రిత్వ శాఖ మూడేళ్ళ కిందట ప్రారంభించిన వాణిజ్య బొగ్గు గనుల వేలం కింద, నేటి వరకూ మొత్తం 91 గనులను విజయవంతంగా వేలం వేశారు. ఈ కేటాయించిన గనులలో ఆరు వాణిజ్య గనులు ఇప్పటికే బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించగా, మరొకటి రెండు నెలల్లో మరో మూడు ఉత్పత్తిని ప్రారంభించనున్నాయి.

నాలుగు రాష్ట్రాలలో 31 బొగ్గు గనులను అందిస్తూ, 9వ దశ వేలాన్ని ఇటీవలే డిసెంబర్ 2023లో ప్రారంభించారు. బొగ్గు/ లిగ్నైట్ గనులు కలిగిన రాష్ట్రాలైన జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్, తెలంగాణాలు 9వ దశ వేలం కిందకు వస్తాయి. ప్రధానమంత్రి 2020లో ప్రారంభించిన అత్యంత పారదర్శకమైన ఆన్‌లైన్ వేలం ద్వారా బొగ్గు మంత్రిత్వ శాఖ నేటివరకూ ఏడు దశల వేలాన్నివిజయవంతంగా పూర్తి చేసింది.

సంవత్సరానికి 220.90 మిలియన్ టన్నుల (ఎంటిపిఎ) గరిష్ట సామర్థ్య స్థాయిని పరిగణనలోకి తీసుకుంటే, ఇప్పటికే వేలం వేసిన గనుల నుంచి బొగ్గు తవ్వకాల ద్వారా ఏడాదికి రూ. 33,343 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తుంది. ఈ గనులు పూర్తి స్థాయిలో పని చేయడం మొదలుపెడితే, అవి ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు మూడు లక్షల మందికి ఉపాధిని కల్పిస్తుంది.

వాణిజ్య బొగ్గు మైనింగ్ అన్నది దేశంలోకి కొత్త పెట్టుబడులను తీసుకువస్తుందని అంచనా. ఈ వేలాల ద్వారా వచ్చే ఆదాయం మొత్తాన్ని బొగ్గు కలిగిన రాష్ట్రాలు అయిన జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిషా, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అరుణాచల్ ప్రదేశ్, బీహార్, అస్సాంలకే కేటాయిస్తారు.

# ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి సుప్రీంకోర్టులో షాక్

**-అమరావతి ఆర్ 5 జోన్ పిటిషన్లపై విచారణను ఏప్రిల్‌కు వాయిదా**

న్యూ ఢిల్లీ జనవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. అమరావతి ఆర్ 5 జోన్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై విచారణను ఏప్రిల్‌కు వాయిదా వేసింది. వెంటనే జోక్యం చేసుకుని విచారణ జరపాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనానికి రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి విజ్ఞప్తి చేసినప్పటికీ తోసిపుచ్చింది. అయినప్పటికి ధర్మాసనం వాయిదా వేసింది.రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సెంటు భూమి ఇచ్చి నివాస గృహాలు నిర్మించేందుకు చేసిన ప్రయత్నాలు అడ్డుకున్నారని సింఘ్వి వాదించారు. రాజధానికి సంబంధించిన ప్రధాన పిటిషన్ ఇదే ధర్మాసనం ముందు పెండింగ్‌లో ఉందని రైతుల తరపు సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందిస్తూ.. ఏం జరుగుతుందో తమకు అన్ని తెలుసని జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు.

# తెలంగాణ భవన్‌లో వాగ్వాదం-బయటపడ్డ తాండూరు వర్గపోరు



హైదరాబాద్, జనవరి 5: తాండూరు బీఆర్ఎస్ వర్గపోరు మరోసారి బయటపడింది. తెలంగాణ భవన్ వేదికగా పట్నం మహేందర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి వర్గీయులు వాగ్వాదానికి దిగారు. ఇవాళ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని వేదికపై కూర్చోబెట్టడంపై పట్నం మహేందర్ రెడ్డి వర్గీయులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పైలెట్ రోహిత్ రెడ్డిని వేదికపై నుంచి దించాలని పట్టుబట్టారు. ఈ రగడలోనే ఎన్నికల వివాదాన్ని తీసుకొచ్చారు పైలెట్ రోహిత్ రెడ్డి వర్గీయులు. పట్నం మహేందర్ రెడ్డి వర్గం తమకు సహకరించలేదని ఆరోపించారు. దీంతో రెండు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది.

వెంటనే హరీష్ రావు సర్దిచెప్పారు.. ఆ తర్వాత . పైలెట్ రోహిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డితో ప్రత్యేకంగా చర్చించారు.. బహిరంగంగా గొడవపడితే పార్టీ శ్రేణులకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని హితవు పలికారు.. దీంతో ఇరువర్గాలు సైలెంట్ అయ్యాయి.

# అరేబియా సముద్రంలో హైజాక్ ఘటనపై వేగంగా స్పందించిన భారత నౌకాదళం

న్యూఢిల్లీ, జనవరి 5: అరేబియా సముద్రంలో, లైబీరియా జెండాతో ఉన్న నౌక హైజాకింగ్ ప్రయత్నంపై భారత నౌకాదళం వేగంగా స్పందించింది. ఐదు లేదా ఆరుగురు గుర్తు తెలియని సాయుధులు 04 జనవరి 2024న సాయంత్రం ఓడలోకి ప్రవేశించారంటూ నౌక నుంచి యూటీఎంటీవో పోర్టల్‌కు సందేశం వచ్చింది.

ఈ విషయం తెలుసుకున్న భారత నౌకాదళం తక్షణం రంగంలోకి దిగింది. సముద్ర భద్రత కోసం మోహరించిన నిఘా విమానాన్ని, ఐఎన్ఎస్ చెన్నైని సాయం కోసం పంపింది.

నిఘా విమానం, 05 జనవరి 24 తెల్లవారుజామున ఓడను చేరుకుంది. ఓడలోని సిబ్బంది సమాచార సంబంధాలు ఏర్పరుచుకుని, అందరు సురక్షితంగా ఉన్నారని నిర్ధరించింది.నౌక కదలికలను నిఘా విమానం పర్యవేక్షిస్తుండగా, ఐఎన్ఎస్ చెన్నై కూడా నౌక వద్దకు చేరుకుంది. ఇతర సంస్థలు/ఎంఎన్ఎఫ్‌ల సహకారంతో మొత్తం పరిస్థితి భారత నౌకాదళం నిశితంగా పరిశీలిస్తోంది.

అంతర్జాతీయ భాగస్వాములు, మిత్ర దేశాలతో పాటు సముద్ర ప్రాంతంలోని వ్యాపార నౌకల భద్రత కోసం భారత నౌకాదళం కట్టుబడి ఉంది.

# కనకరాజు కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి



అమరావతి, జనవరి 5: తెదేపా అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' యాత్ర కొనసాగుతోంది. అందులో భాగంగా ఇవాళ విశాఖలో నారా భువనేశ్వరి పర్యటించారు. 45వ డివిజన్‌లోని తాటిచెట్లపాలెంలో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన తెదేపా కార్యకర్త కనకరాజు కుటుంబాన్ని ఆమె పరామర్శించారు.

శ్రేణులకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబసభ్యులకు రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు, ప్రజలను పలకరించారు. భువనేశ్వరి వెంట ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



మహబూబాబాద్, జనవరి 4: (నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని చిట్యాల గ్రామంలో ఈదురు యాకయ్య తండ్రి రామచంద్రు (60) అనారోగ్యంచే మృతి చెందారు విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ గౌడ్,మండల బీసీసెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి భౌతికాయానికి పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక శ్రీనివాస్,సోమల్లు,రజినీకాంత్, వల్లపు మహేష్,రామ్ చరణ్ , రమేష్, శ్రీను,వెంకన్న, ఆకుతోటవెం కన్న,కుమార్,హరీష్, బాలకృష్ణ, సోమన్న, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారుల తనిఖీల్లో వెలుగులోకి సంచలన అంశాలు

-అక్రమ విదేశీ ఆయుధాలు, 300 తుపాకులు, 100కు పైగా మద్యం బాటిళ్లు, 5 కోట్ల రూపాయల నగదు, 4/5 కిలోల బంగారం బిస్కెట్లు లభ్యం



హర్యానా జనవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇటీవల చేసిన తనిఖీల్లో సంచలన అంశాలు వెలుగులోకి వచ్చాయి. అక్రమ మైనింగ్ కేసులో హర్యానా కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేంద్ర పన్వార్, ఇండియన్ నేషనల్ లోక్ దళ్ మాజీ ఎమ్మెల్యే దిల్‌బాగ్ సింగ్‌లకు చెందిన 20కి పైగా చోట్ల అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో వారి వద్ద నుంచి అక్రమ విదేశీ ఆయుధాలు, 300 తుపాకులు, 100కు పైగా మద్యం బాటిళ్లు, 5 కోట్ల రూపాయల నగదు, 4/5 కిలోల బంగారు బిస్కెట్లు లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు.

అంతేకాదు భారత్‌తోపాటు విదేశాల్లో కూడా పలు ఆస్తులు ఉన్నట్లు గుర్తించామని అధికారులు అన్నారు. ఈ క్రమంలో ఇంకా సురేంద్ర పన్వార్ నివాసంలో గత 24 గంటలుగా సోదాలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో అక్రమ మైనింగ్ ఈ-కన్సైన్‌మెంట్ కుంభకోణానికి సంబంధించిన కేసులో కాంగ్రెస్ ఎమ్మెల్యే నుంచి ఈడీ అధికారులు సమాచారం సేకరిస్తున్నారు. ఈ దాడిలో మైనింగ్ వ్యాపారానికి సంబంధించిన పత్రాలు, బ్యాంకు ఖాతాలు, భూమికి సంబంధించిన ప్రధాన పత్రాల గురించిన సమాచారాన్ని ఈడీ బృందం సేకరించింది .మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనల ప్రకారం ఈడీ) అధికారుల బృందాలు గురువారం ఉదయం సోనిపట్‌లోని కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేంద్ర పన్వార్ సెక్టార్ 15 నివాసానికి చేరుకున్నారు. ఆ తర్వాత అతని సహచరుడు సురేష్, బిజెపి నాయకుడు, కర్నాల్ మాజీ డిప్యూటీ మేయర్ మనోజ్ ఇంటిని సందర్శించాయి. దీంతోపాటు వాధ్వా, యమునానగర్‌లోని మాజీ ఎఔఒఆ ఎమ్మెల్యే దిల్‌బాగ్ సింగ్ ఇల్లు, ఫామ్‌హౌస్ సహా పలు చోట్ల తనిఖీలు చేశారు.

# వైసీపీ సాధికారిక బస్సుయాత్రను అడ్డుకున్న అంగన్ వాడీ మహిళలు




నెల్లూరు జనవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నెల్లూరు జిల్లా వెంకటగిరిలోని రాపూరు క్రాస్ రోడ్డు వద్ద వైసీపీ సాధికారిక బస్సుయాత్రను అంగన్ వాడీ మహిళలు అడ్డుకున్న?రు. సీఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీతాలు ఎందుకు పెంచరంటూ నేతలను అంగన్ వాడీ మహిళలు ప్రశ్నించారు. వైసీపీ ప్రజాప్రతినిధులు, నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అంగన్ వాడీ మహిళలను పోలీసులు పక్కకులాగి బస్సుయాత్రను కొనసాగించారు.

# లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ నజర్..

## -బండి సంజయ్‌కు కిసాన్ మోర్చా ఇంచార్జీగా కీలక బాధ్యతలు..!

న్యూఢిల్లీ జనవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: లోక్ సభ ఎన్నికలకు ప్రధాన పార్టీలు సన్నద్ధం అవుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'భారత్ జోడో న్యాయ' అనే మరో యాత్రకు సిద్ధం అవుతున్నారు. తామేం తక్కువ కాదని అంటోంది అధికార భారతీయ జనతా పార్టీ. పార్టీ అంతర్గత కమిటీలను ప్రక్షాళన చేసింది. పలువురికి కీలక బాధ్యతలను అప్పగించింది. తెలంగాణ బీజేపీ మాజీ చీఫ్ బండి సంజయ్‌కు పెద్ద బాధ్యతను అప్పగించింది.

గత వారం బీజేపీ ఆఫీస్ బేరర్లతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశం అయ్యారు. ఆ సమావేశంలో వచ్చే ఎన్నికల కోసం చేపట్టే కార్యక్రమాల గురించి చర్చించారు. బీజేపీలో వివిధ మోర్చాలకు కొత్త వారిని నియమించారు. కొత్త వారు వెంటనే బాధ్యతలు చేపడుతారని ప్రకటించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో ఆ సమావేశం జరిగిందని తెలిసింది. వచ్చే ఎన్నికల్లో సీట్ల సంఖ్య ఏమాత్రం తగ్గొద్దని మోడీ దిశానిర్దేశం చేశారని.. అందుకే వెంటనే మోర్చా అధిపతులను మార్చారని సమాచారం.

బండి భుజనా కీలక బాధ్యత

తెలంగాణ బీజేపీ మాజీ చీఫ్ బండి సంజయ్‌కు కీలక బాధ్యతలను హై కమాండ్ అప్పగించింది. కిసాన్ మోర్చా ఇంచార్జీ బాధ్యతలను కట్టబెట్టింది. బీజేపీలో కీలకమైన వింగ్‌కు ఇకపై బండి సంజయ్ నేతృత్వం వహిస్తారు. తెలంగాణలో బీజేపీ ఊపు రావడానికి ఆయనే కారణం. అందుకే కీలక బాధ్యతలు ఇచ్చింది. సునీల్ బన్సాల్‌కు యువ మోర్చా ఇంచార్జీగా నియమించింది. బైజయంత్ జే పాండాకు మహిళా మోర్చా బాధ్యతలు, తరుణ్ చుగ్‌కు ఎస్సీ మోర్చా బాధ్యతలు, రాధా మోహన్ దాస్ అగర్వాల్‌కు ఎస్టీ మోర్చా, వినోద్ తావ్డేకు ఓబీసీ మోర్చా, దుష్యంత్ కుమార్ గౌతమ్‌కు మైనార్టీ మోర్చా బాధ్యతలను కట్టబెట్టింది.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ హయాంలో నిజమైన పారదర్శక ప్రజాపాలన వచ్చింది

## - డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం, జనవరి 5: (నేటినిజం ప్రతినిధి): అక్రమాలకు, బంధుప్రీతికి,



పైరవీలకు ఆస్కారం లేకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పక్షపాతం లేకుండా నిజమైన పారదర్శక ప్రభుత్వం వచ్చిందని, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకం అమలు జరగటంతో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారని, పొంగులేటి ప్రధాన అనుచరుడు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హర్షం ప్రకటించారు. శుక్రవారం పండితాపురంలో ప్రజాపాలన గ్రామసభను ఎండిఓ, స్పెషల్ ఆఫీసర్, సర్పంచ్, ఎస్సై, విద్యుత్తు, హెల్త్, అంగన్ వాడి అధికారుల సమక్షంలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో తెలంగాణ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి నెరవేర్చలేకపోయిందని బంధుప్రీతితో పైరవీలతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిందని ఈ విషయాన్ని కప్పి పెట్టి తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ అని దేశానికి తెలంగాణ మోడల్ అని అబద్ధాలు చెప్పుకున్న గత ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వస్తేనే ప్రజల కోరికలు నెరవేరుతాయని ప్రజలంతా సమిష్టిగా ఏకతాటిపై నిలిచి కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజారిటీ కట్టబెట్టారని వంద రోజులలో అమలు చేస్తామన్న గ్యారెంటీల పథకం అమలులో భాగంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం నెల రోజుల్లోనే ప్రజాపాలన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని దీనిపై ప్రజలంతా ఒక జాతర లాగా దరఖాస్తులు పెట్టుకోవడం భారీగా స్పందించడం చాలా సంతోషంగా ఉందని అధిక మెజారిటీ సాధించిన కోరం కనకయ్య హయాంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో బడుగు బలహీన వర్గాల గిరిజనులు అధికంగా ఉన్న కావేపల్లి మండలానికి ఎక్కువ నిధులు సమకూర్చి అభివృద్ధి చేసుకుందామని ఈరోజు తోనే కాకుండా ఇది నిరంతర ప్రక్రియ లాగా కొనసాగుతూ ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమ ంలో అధికారులు, అనధికారులు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు గాలికి వదిలేసి, ఇప్పుడు బీసీ భజనలా!

## -చంద్రబాబు బీసీ సదస్సుపై మాజీ మంత్రి కొడాలి నాని కౌంటర్

కృష్ణా జిల్లా, జనవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టీడీపీ అధినేత చంద్రబాబు బీసీ సదస్సుపై మాజీ మంత్రి కొడాలి నాని కౌంటర్ ఇచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు గాలికి వదిలేసి, ఇప్పుడు బీసీ భజన చేస్తే ఎవరు నమ్మరంటూ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్‌ను వెనకాల పెట్టుకొని తిరుగుతున్న చంద్రబాబు, బీసీలు వెన్నెముక్క అని ఎలా చెప్తారని ప్రశ్నించారు.ఎన్టీఆర్ ఏర్పాటు చేసిన కార్యక్రమాలను కొనసాగించడం తప్ప.. బీసీల కోసం చంద్రబాబు ఏం పాటు పడ్డాడో చెప్పాలని డిమాండ్ చేశారు. ఓసీ రిజర్వ్ పదవులను కూడా ఇస్తూ... బీసీలకు సీఎం జగన్ ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. సీఎం జగన్ నాలుగు రాజ్యసభలు బీసీలకు ఇస్తే.... 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో చంద్రబాబు ఒక్క బీసీకైనా రాజ్యసభ ఇచ్చారా అని నిలదీశారు. విద్య, వైద్యాన్ని అందుబాటులోకి తేవడంతో పాటు బీసీల ఆర్థిక ఉన్నతికి సీఎం జగన్ పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. 2024లో చంద్రబాబు, దత్తపుత్రుడి మబ్బులన్నీ విడిపోతాయంటూ కొడాలి నాని విమర్శలు గుప్పించారు.

# కొత్త హైకోర్టు భవన నిర్మాణానికి వంద ఎకరాల భూమి కేటాయింపు..

హైదరాబాద్, జనవరి 5: కొత్త హైకోర్టు భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. హైకోర్టు నిర్మాణానికి 100 ఎకరాల భూమిని కేటాయిస్తూ శుక్రవారం జీవోను విడుదల చేసింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం ప్రేమావతిపేట్, బుద్వేల్ గ్రామ పరిధిలోని 100 ఎకరాలను న్యాయశాఖకు కేటాయిస్తున్నట్లు జీవో నెంబర్ 55లో పేర్కొంది. బుద్వేల్‌లోని 2500 ఎకరాలను వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయానికి 1966లో అప్పటి ప్రభుత్వం కేటాయించింది. ఆ భూమిలోని 100 ఎకరాలను హైకోర్టు భవనానికి కేటాయించాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం జీవోలో పేర్కొంది. ఈ స్థలంలో నూతన హైకోర్టు భవన నిర్మాణం జరిగే వరకు హైకోర్టు కార్యకలాపాలు అన్నీ పాత భవనంలోనే జరుగుతాయి. ఆ తర్వాత దానిని వారసత్వ కట్టడంగా పరిరక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది

# నగరంలోని జీడిమెట్లలో దారుణం.. పెనం లోంచి పొయ్యిలోకి ..

## -ఇతురుల సాయం తీసుకోవడమే ఆమె పాలిట శాపం

హైదరాబాద్, జనవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్): పిల్లలకు మంచి బుద్ధు చెప్పాల్సిన తండ్రే చెడుమార్గంలోకి వెళ్లాడు. కామాంధుల నుంచి కాపాడాల్సిన తండ్రి.. కన్న కూతురిపట్ల అమానుషంగా ప్రవర్తించాడు. విషయం తెలిసి అక్కున చేర్చుకోవాల్సి తల్లి.. పట్టించుకోకపోవడంతో ఆ యువతి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. తల్లి తన మాటలు వినిపించుకోలేదని.. ఇతురుల సాయం తీసుకోవడమే ఆమె పాలిట శాపంగా మారింది.ఇంతకీ ఏం జరిగిందంటే... నగరంలోని జీడిమెట్లలో దారుణం చోటు చేసుకుంది. గత కొన్నాళ్ల నుంచి యువతిపై కన్నతండ్రి అత్యాచారానికి పాల్పడ్డాడు. తండ్రి అత్యాచారం చేస్తున్నారని తల్లికి చెప్పినప్పటికీ కూతురి మాటలని ఆ తల్లి పెడచెవిన పెట్టింది. దీంతో తల్లి పట్టించుకోకపోవడంతో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన యువకుడితో స్నేహం ఏర్పడటంతో తన గోడును సదరు వ్యక్తికి చెప్పింది. అయితే ఆ యువకుడు.. యువతికి సాయం చేయపోగా.. తాను న్యాయం చేయిస్తానని చెప్పి తీసుకువెళ్లి చిత్రహింసలకు గురిచేశారు. యువకుడి బాధ భరించలేక యువతి మరొకరిని ఆశ్రయించింది. చివరకు అతడు కూడా సికింద్రాబాద్‌లోని రూముకి తీసుకువెళ్లి యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. రెండు రోజులు గదిలో ఉంచి మరీ ఈ దారుణానికి పాల్పడ్డాడు. చివరకు ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాజకుటుంబీకుల ఆస్తులు ప్రభుత్వాలు ఆధీనంలోకి తెచ్చుకోవాలి

## – మాజీ శాసన సభ్యులు గోనె ప్రకాశరావు

న్యూ ఢిల్లీ జనవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కర్ణాటక,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మాజీ శాసన సభ్యులు గోనె ప్రకాశ రావు పేర్కొన్నారు. త్వరలో సోనియా గాంధీని కలుస్తానన్నారు. రాజకుటుంబీకుల ఆస్తులు రెండు రాష్ట్రాల్లో ఉన్నాయన్నారు. రాజ కుటుంబీకులు చనిపోయి వారి వారసులు మైనర్‌లు అయినప్పుడు వారి ఆస్తులు ప్రభుత్వ ఆధీనంలోకి వస్తాయన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన ఆస్తులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నాయన్నారు.

కొంత మంది ప్రైవేటు వ్యక్తులు అన్యాయంగా ఆక్రమించుకున్నారన్నారు. బ్రిటీష్ కాలం నాటి కోర్ట్ ఆఫ్ ఆర్డర్ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని గోనె ప్రకాశరావు పేర్కొన్నారు."కొన్ని లక్షల కోట్ల రూపాయల ఆస్తులను తెలంగాణ, కర్నాటక ప్రభుత్వాలు ఆధీనంలోకి తెచ్చుకోవాలి. రాజ కుటుంబీకుల వారసులు ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నప్పుడు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వారి ఆస్తులు రిలీజ్ చెయ్యాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ప్రైవేటు వ్యక్తులు లక్షల కోట్ల ఆస్తులను దోచుకునే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి చిచ్చర పిడుగు. ఆయన మంచి పాలన అందిస్తున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో ఉన్న రాజకుటుంబీకుల ఆస్తులను ప్రైవేటు వ్యక్తుల కబంధ హస్తాల నుంచి స్వాధీనం చేసుకోవాలి.

# రేషన్ దుకాణాన్ని బినామిల చేతికి అప్పజెప్పే డీలర్ల పై చర్యలు

న్యూఢిల్లీ, జనవరి 5: రానున్న మూడేళ్ళలో దేశవ్యాప్తంగా విద్యుత్తు, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ ప్రాజెక్టులకు రుణాలను ఉమ్మడిగా మంజూరీని సులభతరం చేసేందుకు బ్యాంక్ ఆఫ్ బరోడాతో ఆర్ఇసి లిమిటెడ్ అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసింది. దేశ మౌలిక సదుపాయాలనే వెన్నుముకను బలపరిచేందుకు, నిలకడైన వృద్ధిని ముందుకు తీసుకువెళ్ళాలన్న ఉమ్మడి దార్శనికతను ఆర్ఇసి లిమిటెడ్ ఌ బ్యాంక్ ఆఫ్ బరోడా ఈ కీలక రంగాలను బలోపేతం చేయవలసిన అత్యవసరాన్ని గుర్తించాయి. వనరులు, నైపుణ్యాలను పోగు చేసి, రెండు సంస్థలు దేశవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిని ఉత్తేజపరిచేందుకు, నిత్యావసర వస్తువుల అందుబాటును పెంచేందుకు ఉన్న చొరవలను ముందుకు తీసుకువెళ్ళేందుకు కృషి చేస్తున్నాయి.




అవగాహనా ఒప్పందం పై జనవరి 3, 2024న ఆర్ఇసి లిమిటెడ్ చైర్‌పర్సన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వివేక్ కుమార్ దేవాంగన్, బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజింగ్ డైరెక్టర్ ఌ సిఇఒ శ్రీ దేవదత్త చాంద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ లలిత్ త్యాగి సమక్షంలో సంతకాలు చేశారు.

ఈ సహకారం పై వ్యాఖ్యానిస్తూ, ఈ మైలురాయి ఒప్పందం దేశ పురోగతికి కీలకమైన ముఖ్య ప్రాజెక్టులను సాకారం చేయడాన్ని వేగవంతం చేసేందుకు సమన్వయ కృషికి సంకేతంగా నిలుస్తుందని, దేవాంగన్ అన్నారు. సమ్మిళిత వృద్ధిని పెంపొందించాలన్న మా నిబద్ధతలో ఈ భాగస్వామ్యం ముఖ్యమైనమలుపు అన్నారు. విద్యుత్ రంగంలో ఆర్ఇసి నైపుణ్యాలను, బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థిక నైపుణ్యాల సహోత్తేజనాన్ని రాబట్టడం ద్వారా సమాజాన్ని సానుకూలంగా ప్రభావితం చేసి, సామాజిక ఆర్థిక పురోగతిని ముందుకు తీసుకువెళ్ళే పరివర్తనాత్మక ప్రాజెక్టులకు ప్రేరకంగా ఉండాలన్నది తమ లక్ష్యమని పేర్కొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజింగ్ డైరెక్టర్ ఌ సిఇఒ శ్రీ దేవదత్త చాంద్ మాట్లాడుతూ, ఈ అవగాహనా ఒప్పందం బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆర్ఇసి విద్యుత్/ ఇంధనం (పునరావృత ఇంధనం సహా), మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్ ప్రాజెక్టులకు ఉమ్మడిగా ఆర్థిక సహాయం అందించేందుకు తోడ్పడుతుందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ బలమైన వృద్ధి బాటలో ఉన్నందున మూలధన వ్యయం, ప్రైవేటు పెట్టుబడులలో పెరుగుదలను, సహకార, ఆర్థిక తోడ్పాటును అందించే నవీన వ్యవస్థల అవసరం పెరుగడాన్ని చూస్తామన్నారు.

ఆర్ ఇసి లిమిటెడ్ ఌ బ్యాంక్ ఆఫ్ బరోడా గురించివిద్యుత్ మంత్రిత్వ శాఖ కింద 1969లో ఏర్పాటు చేసిన మహారత్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆర్ ఇసి లిమిటెడ్ ఉత్పాదన, ప్రసారం, పంపిణీ, పునరావృత ఇంధనం, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ స్టోరేజ్, పర్యావరణ అనుకూల హైడ్రొజెన్ సహా విద్యుత్ మౌలిక సదుపాయాల రంగానికి , దీర్ఘకాలిక రుణాలను, ఇతర ఆర్థిక తోడ్పాటును అందిస్తుంది. ఇటీవలి కాలంలో ఆర్ఇసి రహదారులుఌ ఎక్స్‌ప్రెస్‌వేలు, మెట్రోరైలు, విమానాశ్రయాలు, ఐటి కమ్యూనికేషన్, సామాజిక ఌ వాణిజ్య మౌలికసదుపాయాలు (విద్యా సంస్థలు, ఆసుపత్రులు), ఓడరేవులు, ఉక్కు, రిఫైనరీ తదితర రంగాలకు సంబంధించిన ఎలక్ట్రో మెకానికల్ పనులు వంటి విద్యుతేతర మౌలిక సదుపాయాల రంగాలకు తన కార్యకలాపాలను విస్తరించింది. ఆర్ ఇసి రుణ లోన్ బుక్ రూ. 4.74 లక్షల కోట్లను దాటుతుంది.

బ్యాంక్ ఆఫ్ బరోడా

సర్ మహారాజా సాయాజీరవ్ గైక్వాడ్ ఎఎఎ, జులై 20, 1908లో స్థాపించిన బ్యాంక్ ఆఫ్ బరోడా భారతదేశంలోని అగ్ర వాణిజ్య బ్యాంకులలో ఒకటి. దాదావు 63.97% వాటాతో, దానికి భారత ప్రభుత్వమే యాజమాన్యం వహిస్తోంది. ఐదు ఖండాలలో 17 దేశాల వ్యాప్తంగా 70వేల టచ్ పాయింట్ల ద్వారా వివిధ డిజిటల్ బ్యాంకింగ్ వేదికలను ఉపయోగించి 165 మిలియన్ల మంది కస్టమర్లను కలిగి ఉంది. ఈ వేదికల ద్వారా బ్యాంకింగ్ ఉత్పత్తులను, సేవలను నిరాటంకంగా అందిస్తోంది. బ్యాంక్ దార్శనికత దాని విభిన్న ఖాతాదారుల ఆకాంక్షలతో సరిపోలడమే కాక తమ బ్యాంక్‌తో వారి లావాదేవీలన్నీ సురక్షితమనే విశ్వాసాన్ని, భద్రతా భావాన్ని కలిగించేందుకు ప్రయత్నిస్తుంది.

రంగా రెడ్డి జనవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రజా పంపిణీ ని ప్రహసనం చేసి,రేషన్ దుకాణాన్ని బినామి ల చేతికి అప్పజెప్పే డీలర్ల భరతం పట్టడం ఖాయం అని..ఆ దిశగా సాంకేతిక పరమైన చర్యలు తీసుకుంటున్నా మని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు శుక్రవారం నాడు ఆయన కందుకూరు లో మాట్లాడుతూ.. నా దుకాణం నా ఇష్టం అన్న చందాన చౌక దుకాణాల ను నిర్వహిస్తే..డీలర్ షిప్ రద్దు చేసి,రేషన్ అక్రమాలకు చెక్ పెట్టనున్నట్టు తెలిపారు.జనవరి నెల రేషన్ శనివారం ఆరంభం అవుతోనీదన్నారు.రేషన్ డీలర్లు కొందరు, ప్రజా పంపిణీ ని తేలిగ్గా తీసుకుని చౌక దుకాణాలను ఇష్టారాజ్యంగా నడపటం అలవాటు చేసుకున్నారని ఆక్షేపించారు. డీలర్ కాకుండా ఇతరులు రేషన్ దుకాణాల ను నిర్వహిస్తే.. వారిని బినామి లుగా పరిగణించి చట్ట పరమైన చర్యలు తీయుకుంటున్నామన్నారు.అలాగే చౌక దుకాణాల బయో మెట్రిక్ ఈ పాస్ యంత్రాల్లో సైతం బినామి ల భరతం పట్టేలా సాంకేతికంగా మార్పులు చేస్తున్నట్టు వివరించారు. ఏయే రేషన్ దుకాణాలను ఎవరు నిర్వహిస్తున్నారు అన్న విషయం ను ప్రతి దుకాణం తనిఖీ చేసి నివేదిక అందజేస్తామని స్పష్టం చేశారు.

# పట్టా పుస్తకాల్లో జగన్ ఫొటో పెట్టడంపై పవన్ కల్యాణ్ ఫైర్

అమరావతి జనవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జనసేన కేంద్ర కార్యాలయంలో న్యాయవాదులతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమావేశం అయ్యారు. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన భూహక్కుల చట్టం ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై పవన్ కళ్యాణ్ కు న్యాయవాదులు వివరించారు."వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారసత్వంగా వచ్చే పట్టా పుస్తకాల్లో జగన్ ఫొటో ఏమిటో అర్థం కాలేదు. వారసత్వంగా వచ్చిన భూమిలో జగన్ ముఖచిత్రంతో రాయి ఏమిటి. నేను ఇచ్చేవాడిని.. మీరు తీసుకునేవాడిని.. అందరూ లోబడి ఉండాలనే మైండ్ సెట్ జగన్ ది. రాజ్యాంగ బద్ధంగా ఆలోచన చేసే వారు ఎవరూ ఇలాంటి పనులు చేయరు. భూహక్కు చట్టాన్ని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ముందుగానే అందులోని అంశాలను అమలు చేసేస్తున్నారు.

ఎవరి ఆస్తులు అయినా.. వారి కబంధ హస్తాల్లో పెట్టుకునేలా చట్టం చేశారు. నేను ఈ విషయం విన్నప్పుడు న్యాయవాదులు తమ కేసులు పోతాయనే ఆందోళనలు చేస్తున్నారని ప్రచారం చేశారు. గతంలో ఇసుక సమస్య సమయంలో కూడా కార్మికుల పొట్ట కొట్టి వారిపైనే దుష్ప్రచారం చేశారు. లీగల్ జీనియస్ నాని పాల్కీవాలాకు నేను ఏకలవ్య శిష్యుడిని. న్యాయవ్యవస్థను అతిక్రమించి రెవిన్యూకు హక్కును ఎలా కట్టబెడతారు. ఆస్తులను దోచేయడం సులభతరం అవుతుందనే ఈ చట్టం తెచ్చారు. " అని పవన్ కల్యాణ్ విమర్శించారు.

"రిషికొండను దోచుకున్నట్లు.. ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను కూడా దోచుకునే కుట్రకు తెర లేపారు. సామాన్యుల నుంచి గృహిణిలకు కూడా అర్థం అయ్యే విధంగా ఈ అంశాలన్ని తీసుకెళ్లాలి. మరింత లోతుగా అందరికీ చెప్పడానికి రెండు రోజుల సమయం తీసుకుని పూర్తిగా పరిశీలిస్తాను. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు అనేది డ్రెకోనియన్ లా. న్యాయవాదులకు అర్థమైన విధంగా ప్రజలకు కూడా మనం చెప్పాల్సిన అవసరం ఉంది. లీగల్ అవగాహన లేని వ్యక్తులకు సామాన్య పరిభాషలో అర్థం అయ్యేలా చెబుతాను. ఐదుగురు వ్యక్తులు కమిటీగా ఏర్పడితే ఈ చట్టం వల్ల కలిగే నష్టాలపై చర్చిస్తాను. ఆ తర్వాత పెద్ద సమావేశం పెట్టి అందరికీ వివరించేలా ముందుకు వెళదాం. ఇది కచ్చితంగా రాజ్యాంగ విరుద్ధమైన చట్టం, ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే చట్టం. మరోసారి అందరం కలిసి చర్చించుకుని.. కార్యాచరణ సిద్ధం చేద్దాం. జనసేన పక్షాన న్యాయవాదుల ఆందోళనకు మద్దతు ఇస్తాను. ఈ చట్టాన్ని అమలు కాకుండా చూసే బాధ్యత నేను తీసుకుంటాను. దేశంలో ఉన్న ప్రతిపౌరుడు రాజ్యాంగ విరుద్ధమైన చట్టాన్ని అడ్డుకోవాలి. రాజకీయాలకు అతీతంగా.. ఏపీ ప్రజలకు హాని కలిగించే చట్టాన్ని బలంగా వివరించాలి. త్వరలో పెద్ద సభలా పెట్టి.. ప్రజల్లోకి వైసీపీ దుర్మార్గాన్ని తీసుకెళ్లాలి. న్యాయవాదుల దీక్ష శిబిరాలకు కూడా వచ్చినా వంతుగా మద్దతు ఇస్తాను." అని పవన్ కల్యాణ్ అన్నారు.

# ఖమ్మం సిపిగా బాధ్యతలు స్వీకరించిన సునీల్ దత్



ఖమ్మం, జనవరి 5: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం పోలీస్ కమిషనర్‌గా సునీల్ దత్ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సీపీ విష్ణు యస్. వారియర్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 2014 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి సునీల్ దత్ ప్రస్తుతం హైద్రాబాద్ సిటీ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా విధులు నిర్వర్తిస్తూ ఖమ్మం సీపీగా బదిలీ అయ్యారు. గతంలో భద్రాచలం ఏఎస్పీగా, జగిత్యాల ఏస్పీగా భద్రాద్రికొత్తగూడెం ఎస్పీగా పనిచేశారు. 2022 జులై నెలలో హైద్రాబాద్ డీసీపీగా బదిలీపై వెళ్ళారు. ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో శుక్రవారం ఖమ్మం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# రూ. ఒక కోటి 62 లక్షల విలువైన గంజాయి పట్టివేత.. ఇద్దరి అరెస్ట్

ఖమ్మం, జనవరి 5: కొత్తగూడెంలో అక్రమంగా తరలిస్తున్న భారీ గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రూ. 1.62 కోట్ల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా.. ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ ఎస్కే అబ్దుల్ రెహమాన్ మీడియాతో మాట్లాడుతూ పట్టణ శివార్లలోని రేగళ్ల క్రాస్‌రోడ్‌లో సాధారణ వాహనాల తనిఖీల్లో ఈ విషయం బయటపడిందని వెల్లడించారు. ట్రక్కులో ప్రత్యేకంగా నిర్మించిన చాంబర్‌లో 650 కిలోల గంజాయిని గుర్తించామని తెలిపారు.

అరెస్టయిన వ్యక్తులు ట్రక్కు డ్రైవర్ సుందర్ రామ్, లారీ క్లీనర్ సురేష్ లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇద్దరూ రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలోని నాగౌర్ తహసీల్‌లోని అలయ్ గ్రామానికి చెందినవారు.. ప్రధాన నిందితుడు రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లాకు చెందిన ఓం ప్రకాష్ ఆదేశాల మేరకు వీరిద్దరూ ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు అడవుల నుంచి గంజాయిని సేకరించినట్లు సమాచారం. స్వాధీనం చేసుకున్న వాటిలో లారీ, మూడు మొబైల్ ఫోన్లు ఉన్నాయని డీఎస్పీ తెలిపారు.

